# సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

**కార్యకర్తల అభిప్రాయ సేకరణతోనే డీసీసీ ఎన్నిక..**
**కాంగ్రెస్ లో పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకే పదవులు.**
**ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి.**



పరకాల అక్టోబర్ 14 (వుదయం ప్రతినిధి): పరకాల పట్టణ కేంద్రంలోని లలితా కన్వెన్షన్ లో స్థానిక శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో ఏఐసీసీ అబ్జర్వర్ నవజ్యోతి పట్నాయక్, శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి గార్ల తో కలిసి వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ. ప్రజాక్షేత్రం లోకి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడం కోసం సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమం కొనసాగుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు పారదర్శకంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిని ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. అనంతరం పరకాల శాసనసభ్యులు రేవులు ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం నిజాయితీగా కష్టపడి పనిచేసిన అర్హులకు అవకాశాలు లభిస్తాయని తెలియజేశారు. యువత, మహిళలు, గిరిజనులు, అణగారిన వర్గాల గొంతుకగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందన్నారు. కులం, మతం, ధనం వంటి వాటితో సంబంధం లేకుండా అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్ స్థాయి నాయకులు, మండల, పట్టణ డివిజన్ సమన్వయ కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఫ్రంటల్ ఆర్గనైజర్స్ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కౌన్సిలర్లు,వార్డు, గ్రామ పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.

**జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్.**





ఆసిఫాబాద్ ,అక్టోబర్ 14 (వుదయం ప్రతినిధి): కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయం లో మంగళవారం జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ ప్రతీ కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని అన్నారు. పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు,సిబ్బంది నిరంతరం గస్తీ కాస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో పెండింగ్లో ఉన్న పలు కేసుల వివరాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. సస్పెక్ట్ షీట్, రౌడీ షీట్ లలో నమోదైన వ్యక్తుల పై ప్రత్యేక నిఘా ఉంచాలని అన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు,మట్కా, జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. వ్యవసాయ పంట భూముల్లో గంజాయి సాగు నిర్మూలన కోసం పోలీస్ సెర్చ్ టీమ్స్ ప్రత్యేకంగా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. సీసీ కెమెరాల ప్రాముఖ్యత గురించి ప్రజలలో అవగాహన కల్పించి తమ తమ నివాస ప్రాంతాల్లో మరియు వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చేయాలని తెలిపారు. ప్రాపర్టీ కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల్లో నగదును కోల్పోయి,భాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదు చేసినప్పుడు తక్షణమే స్పందించి వారికి అండగా ఉండాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్) వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నాకాబంది, కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్స్ నిర్వహించాలని అన్నారు. దీపావళి పండుగ నేపథ్యం లో బాణాసంచా దుకాణాలు ఏర్పాటు చేసే ప్రాంతాల్లో పర్యవేక్షణ నిర్వహించి ఇలాంటి అగ్ని ప్రమాదాలలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని తెలిపారు.పోలీస్ షీ టీమ్స్ బస్టాండ్స్, రైల్వే స్టేషన్, మార్కెట్ ప్రాంతాలు పాఠశాల కళాశాల మరియు ఇతర రద్దీ ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా తో పర్యవేక్షించాలని, పాఠశాల కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. పోలీస్ కళాబృందం ద్వారా మూఢనమ్మకాలు మరియు ప్రజా అవగాహన చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనాలను నడుపుతూ,ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారి గురించి నిరంతరం వాహన తనిఖీలు చేపట్టి పట్టుబడిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ సమావేశంలో ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్ ఐపిఎస్, కాగజ్ నగర్ డిఎస్పీ వాహిదుద్దీన్ మరియు జిల్లాలోని సిఐలు, ఆర్.ఐ లు, ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థినీ, విద్యార్థులకు ఆన్లైన్ లో వ్యాసరచన పోటీలు.

**జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్.**



ఆసిఫాబాద్ అక్టోబర్ 14 (వుదయం ప్రతినిధి) జిల్లాలోని విద్యార్థిని, విద్యార్థులకు, యువతకు, ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లకు, వీడియో గ్రాఫర్లకు పోలీసు ఫ్లాగ్ డే అక్టోబర్ 21 (అమరవీరుల దినోత్సవం) సందర్భంగా పోటీల నిర్వహణకు జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఆహ్వానించారు. ఔత్సాహికులు ఎవరైనా పాల్గొనే విధంగా జిల్లా పోలీసులు చేసిన సేవలకు సంబంధించిన ఫోటోలు లేదా రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు, కమ్యూనిటీ పోలీసింగ్, మూఢనమ్మకాలు, ఇతర సామాజిక రుగ్మతలు అత్యవసర సమయాల్లో పోలీసుల స్పందన, ప్రకృతి వైపరీత్యాలలో పోలీసుల సేవ, ఇతర పోలీసుల కీర్తి ప్రతిష్టలను పెంపొందించే అంశాలపై 3నిమిషాలకు తగ్గించకుండా షార్ట్ వీడియోలను రూపొందించాలని, అదేవిధంగా పోలీసులు చేసినటువంటి సేవల ఫోటోలను అందించాలని సూచించారు. ప్రతిభ కనబరిచిన మొదటి మూడు ఫోటోలను, వీడియోలను జిల్లాలో బహుమతి ప్రధానం చేస్తూ, రాష్ట్రస్థాయికి ఎంపిక చేసి రాష్ట్ర పోటీల్లో పాల్గొనే విధంగా అర్హత లభిస్తుందని తెలియజేశారు. ఈ ఫోటోలను వీడియోలను అక్టోబర్ 23 వ తారీకు లోగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఐటీ కోర్ విభాగంలో ( ఐటీ కోర్ కో ఆర్డినేటర్-87126 70527) ఫోటోలు మరియు పెన్ డ్రైవ్ నందు వేసిన షార్ట్ ఫిలిం ను అందించాలని తెలియజేశారు.పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో, ఆసిఫాబాద్ జిల్లాలోని విద్యార్థిని, విద్యార్థులకు ఆన్లైన్ వ్యాసరచన పోటీ నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ తెలిపారు. ఈ పోటీలు మూడు భాషల్లో తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో 6వ తరగతి నుండి పీజీ వరకు ఉన్న విద్యార్థులు పాల్గొనవచ్చుఅని అన్నారు. విద్యార్థులు తమ వ్యాసాలను అక్టోబర్ 28 వ తేదీ లోగా సమర్పించాలని , ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడం జరుగుతుంది అంతే కాకుండా జిల్లా స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేయబడతాయి అని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జిల్లా, రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచి బహుమతులు పొందాలని ఎస్పి సూచించారు.

# మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల వెంటనే ఏర్పాటు చేయాలి.

భూపాలపల్లి ,అక్టోబర్ 14 (వుదయం ప్రతినిధి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనపూర్ మండలంలోని మోడల్ స్కూల్ విద్యార్థులతో మాట్లాడుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బొడ్డు స్మరణ కుమ్మరి రాజ్ కుమార్ మాట్లాడుతూ.మండల కేంద్రంలోని ఉన్నటువంటి విద్యారంగ సమస్యలు తక్షణమే పరిష్కరించాలని అని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేయడం జరిగింది దాంతోపాటు మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేసి హాస్టల్ వసతి కల్పించాలని వారు అన్నారు ఏదైతే మోడల్ స్కూల్ విద్యార్థులు ఉన్నారో స్కూల్లోని విద్యార్థులకు క్లాస్ రూమ్స్ గాని లైట్లు వాష్రూమ్ సమస్యలు తక్షణమే పరిష్కరించాలని వారు ఈ సందర్భంగా అన్నారు. అదేవిధంగా వారు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్నటువంటి స్కాలర్షిప్ ఫీజు రీఎంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని వారు అన్నారు.

# జిల్లా బిసి వెల్ఫర్ అధికారికి వినతి పత్రం అందజేసిన నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా కమిటీ సభ్యులు.



భూపాలపలి,అక్టోబర్ 14 (వుదయం ప్రతినిధి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు కురుమిళ్ళ శ్రీనివాస్ నాయి ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి ఈ. ఇందిరా జిల్లా కలెక్టరేట్లో కలిసి ఈనెల 19న జరిగే ధనవంతురి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరపాలని బీసీ బి డబ్ల్యు కి నాయి బ్రాహ్మణ సంఘ నాయకులతో కలిసి వినతి పత్రం అందజేసిన జిల్లా అధ్యక్షులు కురుమిళ్ళ శ్రీనివాస్ నాయి. అనంతరం జిల్లాలోని ఫెడరేషన్ గ్రూపులకు గురించి డి బీసీ వెల్ఫేర్ కి వివరించడం జరిగింది. బీసీ వెల్ఫేర్ స్పందించి జిల్లాలోని నాయి బ్రాహ్మణ ఫెడరేషన్ గ్రూపులకు ఎన్నికలు నిర్వహించాలని సంఘ నాయకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు విజయగిరి నరేష్ నాయి, స్పోక్ పర్సన్ మురహరి సదానందం నాయి, గౌరవ సలహాదారులు జంపాల తిరుపతి నాయి, చెన్న సంపత్ నాయి, సహాయ కార్యదర్శి బిజిగిరి విజయ్ నాయి మరియు తదితర నాయి బ్రాహ్మణులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనం పరిశీలన - జిల్లా కలెక్టర్. హైమావతి

సిద్దిపేటబీ 14 అక్టోబర్ (వుదయం ప్రతినిధి) సిద్దిపేట రూరల్ మండలం తోర్నాల గ్రామంలో మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన ప్రక్రియను జిల్లా కలెక్టర్. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.




ఆలుగడ్డ టమాటా కూర, పచ్చిపులుసు మాత్రమే వండారని కామన్ డైట్ మెనూలో భాగంగా మిక్స్ వెజిటేబుల్ కర్రీ సాంబారు చేయలేదు, పచ్చి పులుసు పెడుతూ పిల్లలు అనారోగ్య పాలవడానికి కారకులవుతున్నారని వంట సిబ్బందిపై మండిపడ్డారు. కామన్ డైట్ మెనూ పాటించకుండా ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయ సిబ్బందిని హెచ్చరించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాలు పెట్టకపోతే కఠిన చర్యలు తప్పవు అన్నారు. పాఠశాలలో ఫుడ్ ఇంచార్జి విద్యార్థుల హాజరు ప్రకారం రైస్ కూరగాయలు కొలత ప్రకారం వంట సిబ్బందికి అందజేయాలని సూచించారు.అంగన్వాడీ కేంద్రంలో మధ్యాహ్న భోజన ప్రక్రియను పరిశీలించారు. అంతకుముందు దుబ్బాక మండలం తిమ్మాపూర్ గ్రామం లోగల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె హైమావతి ఆకస్మికంగా సందర్శించరూ. మహిళలకు అందించే వైద్యం గురించి ఆరా తీశారు. అటెండెన్స్, ఓపి రిజిస్టర్ వెరిఫై చేశారు. పిహెచ్ సి కి వచ్చిన రోగులకు ఓపికగా మెరుగైన వైద్యం అందించాలని మెడికల్ ఆఫీసర్ కు తెలియజేశారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉచిత పుస్తకాల పంపిణీ..



కోరుట్ల అక్టోబర్ 14 (వుదయం ప్రతినిధి) కోరుట్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చాంద్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత పుస్తకాల పంపిణీ కార్యక్రమం మంగళవారం చేపట్టారు కోరుట్లలో శ్రీ సుల్తాన్ చాంద్ ట్రస్ట్ న్యూఢిల్లీ వారు 3 లక్షల 87 వేల 494 రూపాయల విలువగల 954 పుస్తకాలను ఉచితంగా అందించారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ నడికట్ల సందీప్ మాట్లాడుతూ ఇంత విలువైన పుస్తకాలను కళాశాల విద్యార్థులు సద్వినియోగం చేసుకొని జీవితంలో మంచి స్థానం పొందాలని ఆకాంక్షించారు కామర్స్ బిజినెస్ మేనేజ్మెంట్ కెమిస్ట్రీ హిందీ జియాలజీ జియోగ్రఫీ ఎన్విరాల్మెంటల్ వంటి ప్రధానాంశాల%ఎబ% సంబంధించిన 954 పుస్తకాలను శ్రీ సుల్తాన్ చాంద్ ట్రస్ట్ న్యూఢిల్లీ వారు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న ఆర్థికంగా బలహీనమైన విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పుస్తకాలను అందించారు ఈ సందర్భంగా శ్రీ సుల్తాన్ చాంద్ ట్రస్ట్ న్యూఢిల్లీ చైర్మన్ జిడి చౌదరి ట్రస్ట్ సభ్యులు పీఎం శ్రీకాంత్ లను కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపక బృందం విద్యార్థుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం కళాశాల ఇన్చార్జి లైబ్రరీయన్ డాక్టర్ ఈ రాజకుమార్ నాన్ టీచింగ్ సిబ్బంది అల్యూమినియం అసోసియేషన్ సిపిడిసి సభ్యులు ఎస్ఆర్ఆర్ కళాశాల అధ్యాపకులు డాక్టర్ బోర్ల నరేష్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు


# చిన్నారికి పోలియో చుక్కలు వేసిన డీఎంహెచ్ఓ



వరంగల్, అక్టోబర్ 14(వుదయం జిల్లా ప్రతినిధి) : సబ్ నేషనల్ ఇమ్యునైజేషన్ పోలియో కార్యక్రమంలో భాగంగా జిల్లాలో మొదటి రోజు 101 పోలియో కేంద్రాలలో, బస్టాండులు ,రైల్వే స్టేషన్ మరియు మొబైల్ బృందాలతో పోలియో చుక్కలు అందించగా పోలియో చుక్కల కేంద్రానికి తీసుకురాని పిల్లల కోసం నిన్న మరియు ఈరోజు ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేయని పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరిగిందని వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు తెలియజేశారు. మొత్తం ఐదు సంవత్సరాలలోపు పిల్లలు (20121 )ఉండగా ప్రయాణంలో ఉన్నవారు, ఇతర ప్రాంతాల నుండి వచ్చిన వారితో కలిసి 20956మందికి మొత్తం కొంత మంది రూరల్ పిల్లలు కూడా వచ్చితీసుకున్నారు ( 108 % )పిల్లలకు పోలియో చుక్కలు వేసినట్లు ఆయన తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ ప్రోగ్రామ్ అధికారులు వైద్యాధికారులు ,ఆరోగ్య సిబ్బందితోపాటు అంగన్వాడీ కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది పంచాయతీ సిబ్బంది ,మహిళా సమాఖ్య సభ్యులు , నర్సింగ్ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం మొత్తం ను జిల్లా అధికారి డాక్టర్ ప్రకాష్ పర్యవేక్షణలో నిర్వహించారు.


# కుక్కల బెడద నుండి ప్రజలను కాపాడండి...

**35వ వార్డ్ మాజీ కౌన్సిలర్ అనుమాండ్ల జయశ్రీ**



జగిత్యాల అక్టోబర్ 14 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణంలో మున్సిపల్ కౌన్సిల్ ఉన్నప్పుడు పట్టణంలోని 48 వార్డులలో ఉన్న కుక్కల బెడద గురించి కౌన్సిల్ లో ప్రస్తావన చేయగా అప్పుడు కుక్కలను పట్టి కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయాలని ప్రతి ఒక్క కుక్కకు ఆపరేషన్ అయ్యే ఖర్చు కూడా పొందుపరిచి కౌన్సిల్ ఆమోదం తీసుకోవడం జరిగింది ఆ తర్వాత ప్రతి వార్డు తిరుగుతూ కుక్కలను పట్టి కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేశామని చెప్తున్నారు కానీ కుక్కలను పట్టే వారిని అడిగిన సందర్భంలో అన్నింటినీ పట్టుకోలేదని కేవలం 2000 కుక్కలను పట్టి ఆపరేషన్ చేశామని తెలిపారు కానీ పట్టణంలో ఇప్పటివరకు ప్రతి వార్డులో చాలా కుక్కల గుంపులు గుంపులుగా తిరుగుతూ పిల్లలను పెద్దలను భయాందోళనకు గురిచేస్తున్నాయి కుక్కల కోసం వచ్చి బొచ్చు లేని కుక్కలు ఎన్నో తిరుగుతున్నాయి కుక్కల నిర్మూలన తప్పనిసరి అని సుప్రీంకోర్టు కూడా ప్రతి ఒక్క రాష్ట్రంకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది ఈ మధ్యకాలంలో రెబిస్ వ్యాధి సోకి చాలామంది చనిపోతున్నది మనం చూడడం జరుగుతుంది ఈ చలికాలం వాటికి పిచ్చి పట్టినట్లు ఏమి చేస్తాయో వాటికే తెలియదు కావున ప్రజల ఆరోగ్య దృష్ట్యా ప్రతి వార్డులలో తిరుగుతూ కుక్కలను పట్టి కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసి వాటిని పట్టణానికి దూరంగా వదిలి పెట్టాలని లేకపోతే ప్రజలు బయట తిరిగే పరిస్థితి ఉండదు రాత్రిపూట విపరీతంగా అరుస్తూ సందులలో తిరుగుతూ ఇబ్బంది పెడుతున్నాయి కావున వెనువెంటనే మున్సిపల్ కమిషనర్ కు ఆదేశాలు ఇచ్చి వెంటనే ప్రతి వాడలో కుక్కలను పట్టే విధంగా చర్యలు తీసుకోవాలని జగిత్యాల పట్టణంలో రోగం లేని కుక్కలు లేవు వాటి వల్ల ప్రజల ఆరోగ్యం కు ప్రాణాలకు కూడా నష్టం జరుగుతుంది కావున వెనుబట్టిన ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కుక్కలను నిర్మూలించాలని ప్రజలందరి పక్షాన కోరుతూ జిల్లా కలెక్టర్కు లేఖ రాసినట్లు 35 వ వార్డు మాజీ కౌన్సిలర్ హనుమాండ్ల జయశ్రీ కోరారు

# హుస్నాబాద్‌లో పేకాట స్థావరంపై పోలీసుల దాడి



హుస్నాబాద్ ,అక్టోబర్ 14 (వుదయం ప్రతినిధి): హుస్నాబాద్ పట్టణ శివారు గాంధీనగర్‌లోని మామిడి తోటలో పేకాట ఆడుతున్నట్లుగా వచ్చిన సమాచారంపై హుస్నాబాద్ ఎస్ఐ లక్ష్మారెడ్డి సిబ్బందితో కలిసి దాడి నిర్వహించారు. ఈ దాడిలో ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి రూ.6,010 నగదు, ఏడు మొబైల్ ఫోన్లు, నాలుగు మోటార్ సైకిళ్లు స్వాధీనం చేసుకున్నారు.వీరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ లక్ష్మారెడ్డి తెలిపారు. గ్రామాలు, పట్టణాలు, ఫామ్ హౌసులు లేదా ఇళ్లలో పేకాట, జూదం వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిసిన వెంటనే డయల్ 100 లేదా హుస్నాబాద్ పోలీసులకు సమాచారం అందించాలని ఆయన ప్రజలను కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు

# కస్టమర్లు తమ క్రియా రహిత ఖాతాలను యాక్టివ్ చేసుకోండి...

జగిత్యాల అక్టోబర్ 14 (వుదయం ప్రతినిధి) కస్టమర్లకు ప్రజలకు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ (డిజిబి) ముఖ్యమైన సమాచారాన్ని అందిస్తుంది కస్టమర్లు తమ క్రియారహిత ఖాతాలను యాక్టివ్ చేసుకోవడం క్లీన్ చేయని డిపాజిట్లను పొందడం కేవైసీ వివరాలను నవీకరించుకోవడం అత్యవసరమని విజ్ఞప్తి చేసింది రెండు సంవత్సరాల కంటే ఎక్కువ కాలం లావాదేవీలు జరగని ఖాతాలను సమీప బ్రాంచ్ కి వెళ్లి తాజాగా కేవైసీ పత్రాలను సమర్పించి ఖాతాను యాక్టివ్ చేసుకోవాలని 10 సంవత్సరాలకు పైగా క్లీన్ చేయని డిపాజిట్లు భారతీయ రిజర్వ్ బ్యాంక్ డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ (డిఇఏ) ఫన్ కి బదిలీ చేయబడ్డాయి ఇది సంబంధిత కస్టమర్లు లేదా వారసులు పత్రాలతో ఏదైనా బ్రాంచ్ లో క్లైమ్ చేసుకోవచ్చు కస్టమర్ తమ కేవైసీ వివరాలను సమీకరించుకోవాలని క్రీహారైతా ఖాతాలను ఆక్ట్ చేసుకోవాలని క్లీన్ చేయండి పాజిటివ్ అని తిరిగి పొందాలని మనవి చేస్తున్నట్లు తెలిపారు బ్యాంకు ఎల్లప్పుడూ పారదర్శకత నమ్మకం సేవా మనసుతో కస్టమర్లకు అండగా ఉంటుందన్నారు

# ఉచిత కంటి శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

**(గద్వాల అక్టోబర్ 14 వుదయం ప్రతినిధి)** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఓల్డ్ హౌసింగ్ బోర్డ్ నందు తెలంగాణ రాష్ట్ర విశ్రాంతి ఉద్యోగుల ఆధ్వర్యంలో సుశీల నేత్రాలయం డాక్టర్ సుధాకర్ సౌజన్యంతో ఏర్పాటుచేసిన ఉచిత కంటి శిబిరాన్ని ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం విశ్రాంతి ఉద్యోగుల కోసం ఏర్పాటుచేసిన సుశీల నేత్రాలయం ఉచిత కంటి శిబిరం రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. మొదటిగా ఎమ్మెల్యేకి ఉచిత కంటి శిబిరంలో డాక్టర్ కంటి పరీక్షలు నిర్వహించి ఉచిత కంటి శిబిరాన్ని కార్యక్రమాలు ప్రారంభించడం జరిగినది. ఎమ్మెల్యే కి విశ్రాంతి ఉద్యోగులు సంఘం అధ్యక్షులు, డాక్టర్ శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ గద్వాల ప్రాంతంలో ఉచిత కంటి వైద్య శిబిరము ఏర్పాటు చేయడానికి అవకాశం కల్పించిన ఎమ్మెల్యే కి ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రాంతంలోని విశ్రాంతి ఉద్యోగుల కోసం ఉచిత వైద్య కంటి పరీక్షలను నిర్వహించడం జరుగుతుందని, అవకాశం ను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి కోరారు. ఇక్కడ పరీక్షలు నిర్వహించుకునే వారు ఆపరేషన్ అవసరమైతే వారికి కర్నూల్ సుశీల నేత్రాలయం లో ఉచితంగానే కంటి పరీక్షలకు చికిత్సను అందించడం జరుగుతుందని తెలిపారు. రిటైర్డ్ ఉద్యోగ సంఘం అధ్యక్షుడు మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగస్తుల విశ్రాంతి ఉద్యోగస్తుల కోసం ఉచిత కంటి పరీక్షను ఏర్పాటు చేసుకోవడం జరిగింది కాబట్టి ప్రతి ఒక్కరు విశ్రాంతి ఉపాధ్యాయులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్యాన్ని మన శరీరంలోని ముఖ్యమైనది కండ్లు కాబట్టి కండ్లలోని ఎలాంటి సమస్యలు ఉన్న వాటిని పరిష్కరించడానికి హైదరాబాద్ నుండి డాక్టర్ సుశీల నేత్రాలయం విచ్చేసిన అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే సహకారంతో ఎన్నో కార్యక్రమాలను నిర్వహించుకోవడం జరిగింది. ఎమ్మెల్యే మన కమ్యూనిటీ హాల్ భవనానికి 10లక్షల రూపాయలు కేటాయించడం జరిగిందని అన్నారు. గతంలో ఎమ్మెల్యేకి గద్వాల ప్రాంతంలోని విశ్రాంతి ఉద్యోగస్తులకు




పరీక్షలు చేయించుకోవడానికి అతి సమీపంలో ఉన్న కర్నూలు ప్రాంతంలో అవకాశం కల్పించాలి, ప్రభుత్వం ద్వారా ఈ ఎచ్ ఎస్. ద్వారా అవకాశం కల్పించాలని కోరడం జరిగింది. దానిని ఈ ప్రభుత్వంలోని అమలు చేయడం జరిగింది. ఈ విధంగా కృషి చేయాలి అని కోరడం జరిగింది తెలిపారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ విశ్రాంతి ఉద్యోగస్తులు ప్రతి ఒక్కరూ మా గురువులు మా తండ్రి సమానులు అని పేర్కొన్నారు. విశ్రాంతి ఉద్యోగులకు వయసు పైబడి 40 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికి కంటి సమస్య రావడం జరుగుతుంది. ప్రస్తుతం సమాజంలో చిన్నచిన్న పిల్లలకు కూడా కంటి సమస్యలను రావడం జరుగుతుంది. సెల్ ఫోన్లు టీవీ ప్రభావం వల్ల కంటిలోని పుర లోపించడం ద్వారా అదేవిధంగా మనం తీసుకునే ఆహార పోషిక పదార్థాలలో కూడా సరైన పోషకాలు లేకపోవడం వల్ల కంటి సమస్యలను ఏర్పడడం జరుగుతుంది. ఈ ఉచిత కంటి శిబిరం డాక్టర్ సుధాకర్ సుశీల నేత్రాలయం వారు ఆధ్వర్యంలో మంచి పేరు ప్రఖ్యాతి పొందిన డాక్టర్ మన ప్రాంతంలో విశ్రాంతి ఉద్యోగులకు ఉచితంగా కంటి సేవలను అందించడం చాలా సంతోషం వారికి నా ప్రత్యేక అభినందనలు అని తెలిపారు. అధ్యక్షులు చెప్పినట్లు గత ప్రభుత్వంలో ప్రభుత్వం దృష్టికి మా ప్రాంతంలోని విశ్రాంతి ఉద్యోగులకు ఈ ఎచ్ ఎస్. ద్వారా వైద్య చికిత్సను అందించడానికి అవకాశం కల్పించాలని కోరడం జరిగింది. గత ప్రభుత్వంలోని జీవో రావడం జరిగిందని అనుకున్న నాకు తెలియదు అది ఇంకా రాలేదని ఈ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి దృష్టికి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్లి మా ప్రాంతంలోని ప్రజలకు కర్నూలు రైచూరు జిల్లా కేంద్రాలలో ఈ ఎచ్ ఎస్. పథకము అమలు చేసే విధంగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. హైదరాబాద్ వెళ్లాలంటే దూర ప్రయాణం నాలుగు గంటల సమయం పడుతుంది కాబట్టి మాకు సమీపంలో ఉన్న ప్రాంతాలలో అదేవిధంగా సీఎం సహాయనిధికి నమోదు చేసుకుంటున్న వారికి పేద ప్రజలకు కూడా రైయిచూర్‌కి సంబంధించిన ఆసుపత్రిలో కూడా తెలంగాణలోని ప్రజలు చికిత్స పొందిన తర్వాత వారికి సీఎం సహాయం నిధి వర్తించే విధంగా కృషి చేయాలని కోరారు. త్వరలోనే విశ్రాంతి ఉద్యోగస్తుల కమిటీ హాల్ భవనం పనులను ప్రారంభించి అందుబాటులో తీసుకొని వచ్చే విధంగా నా వంతు కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగులకు నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కురువ హనుమంతు,జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, జిల్లా సీనియర్ నాయకులు జి. వేణుగోపాల్ మాజీ ఎంపీపీ విజయ్ మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, మాజీ కౌన్సిలర్ నరహరి గౌడ్, నాయకులు ఉరుకుందు చంద్రశేఖర్ యుగంధర్ గౌడ్, విశ్రాంతి ఉద్యోగస్తుల సంఘం అధ్యక్షుడు, నాయకులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఉండవెల్లి ఎస్సై అర్. శేఖర్



**అలంపూర్ అక్టోబర్ 14 వుదయం (ప్రతినిధి)** జోగులాంబ గద్వాల జిల్లా ఉండవెల్లి మండల పరిధిలోని 10 గ్రామాల ప్రజల రాకపోకలు ఉండవెల్లి మండల కేంద్రము నుంచి జాతీయ రహదారీ -44 వరకు రోడ్డు ప్రయాణం ఇబ్బంది కారంగా ఉన్నటువంటి విషయాన్ని గ్రహించి గుంతల మయంగా ఉన్న రోడ్డు ను మంగళవారం ఉండవెల్లి ఎస్సై అర్. శేఖర్ తన స్వంత ఖర్చులతో ఎర్రమట్టిని తరలించి రోడ్డు ప్రమాదాల నివారణకై సేవా చెశారు. ఎస్సై అర్. శేఖర్‌కి ఉండవెల్లి మండల ప్రజలు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఓసి.కాపీని అందజేసిన ఎమ్మెల్యే విజయుడు



**(అలంపూర్ అక్టోబర్ 14 వుదయం ప్రతినిధి)** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజక వర్గం లోని ఐజ మండల పరిధిలోని టీటీ దొడ్డి గ్రామానికి చెందిన యశోద ఆపరేషన్ కొరకు 4,00,000/- రూపాయల ఎల్ఓసి కాఫీని అలంపూర్ శాసనసభ్యుడు విజయుడు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియార్ నాయకులు వావిలాల రంగారెడ్డి, నాయకులు, కార్యకర్తల తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి



**నారాయణపేట అక్టోబర్ 14( వుదయం ప్రతినిధి)** నారాయణపేట జిల్లాలో పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం( ఏఐయుకేఎస్) ఆధ్వర్యంలో జిల్లా అడిషనల్ కలెక్టర్( రెవెన్యూ) ఎస్ శ్రీనుకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి బి యాదగిరి మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలో అత్యధికంగా పత్తి సాగు చేయడం జరిగింది. చేతికి వచ్చిన పంటను అమ్ముకుందామంటే మార్కెట్లో అత్యధికంగా 7500 నుండి అత్యల్పంగా 4,500 వరకు ధర చెబుతున్న రైతుకు సరాసరి 5500 నుండి 6000 వరకు మాత్రమే ధర వస్తుందన్నారు. దీనితో రైతులు పెట్టిన పెట్టుబడి చేతికి రాక అప్పుల ఊబిలో కూరుకపోయే పరిస్థితి ఉందన్నారు. రైతుకు కొంతమేర ఊరట ఇవ్వాలంటే ప్రభుత్వం తక్షణమే కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ) ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి తేమశాతం 20 ఉన్న ప్రభుత్వం ప్రకటించిన ధరకు రూ. 8110లకు కొనుగోలు చేయాలన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వ విధానాల వల్ల దేశ వ్యవసాయ రంగం పూర్తిగా సంక్షోభానికి గురవుతుందని అన్నారు. ప్రస్తుత నారాయణపేట జిల్లాలో పత్తి మార్కెట్లో మెజారిటీగా యావరేజ్ రేటు 6000 మాత్రమే ధర చెల్లిస్తున్నారన్నారు. అధిక వర్షాల కారణంగా పత్తి దిగుబడి 3,4 క్వింటాళ్లు మాత్రమే దిగుబడి వస్తుందన్నారు వెంటనే పతి రైతులను ఆదుకోవాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు .ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం ఏఐయుకేఎస్ జిల్లా ఉపాధ్యక్షులు చెన్నారెడ్డి, కొండ నరసింహులు, సహాయ కార్యదర్శి బి నారాయణ, ఉషప్పు, నర్సిరెడ్డి నర్సింహులు, చుక్కప్ప తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు నెలరోజుల నిత్యావసరాలు పంపిణీ



**(వుదయం ప్రతినిధి)** జిన్నారం మున్సిపల్ కార్యాలయంలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలుసుకున్న బిజెపి నాయకులు పూడూరు సుధాకర్ వారికి అండగా నిలిచారు. ఈ మేరకు మంగళవారం పారిశుద్ధ్య కార్మికులకు ఒక నెలకు సరిపడా నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ప్రభుత్వం కార్మికుల బాధలను పట్టించుకోని వెంటనే నాలుగు నెలల వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. వేతనాలు అందక కార్మిక కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటుందని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు ప్రవీణ్ వీరేష్ ఆంజనేయులు మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు మహిళలు పాల్గొన్నారు.

## జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి వార్లను దర్శించుకున్న ఎమ్మెల్యే డి. జనార్ధన్



**(అలంపూర్ అక్టోబర్ 14 వుదయం ప్రతినిధి)** జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి వార్లను ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఒంగోలు ప్రకాశం నియోజకవర్గ శాసన సభ్యులు డి.జనార్ధన్ దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వారికి పూర్ణకుభంతో స్వాగతం పలికి అమ్మ వారిని స్వామి వారి దర్శినం చెయించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అలయ అర్చకులు, సిబ్బది పాల్గొన్నారని ఆలయాల కార్యనిర్వహణాధికారి తెలియజేశారు.

## బెస్ట్ అవలేబుల్ పాఠశాలల విద్యార్థుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు




వీడియో కాన్ఫరెన్స్లో ఉపముఖ్యమంత్రితో నారాయణపేట జిల్లా కలెక్టర్

**నారాయణపేట టౌన్ అక్టోబర్ 14(వుదయం ప్రతినిధి)** బెస్ట్ అవలేబుల్ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థుల సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక - ప్రణాళిక, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్ తెగల సంక్షేమ శాఖల అధికారులతో బెస్ట్ అవలేబుల్ పాఠశాలలలో చదివే షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్ తెగల విద్యార్థుల సంక్షేమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో బెస్ట్ అవలేబుల్ పాఠశాలల పథకం కింద ఎంపిక చేసిన పాఠశాలలో చదివే షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్ తెగలకు చెందిన విద్యార్థుల సంక్షేమంపై ఆయా జిల్లాలకలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఎంపికైన ప్రతి విద్యార్థి పాఠశాలలో ఉండాలని, సమస్యల పరిష్కారంపై ఆయా పాఠశాలల యాజమాన్యాలతో చర్చించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలోని బెస్ట్ అవలేబుల్ పాఠశాలలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల సంక్షేమంపై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్ ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అబ్దుల్ ఖలీల్, డిపిఆర్ ఓ రషీద్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కపాస్ కిసాన్ మొబైల్ యాప్‌పై రైతులకు అవగాహన కల్పించాలి




పోస్టర్ ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్

### జిల్లా కలెక్టర్ శిక్త పట్నాయక్

**నారాయణపేట అక్టోబర్ 14 (వుదయం ప్రతినిధి)** పత్తి కొనుగోళ్ల కు సంబంధించి సీ సీ ఐ కొత్తగా తీసుకువచ్చిన కపాస్ కిసాన్ యాప్ గురించి జిల్లా రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. వ్యవసాయ మార్కెటింగ్ శాఖకు సంబంధించి వరి ధాన్యం, పత్తి కొనుగోళ్ల మద్దతు ధరలను తెలిపే గోడ ప్రతులను మంగళ వారం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పత్తి కొనుగోళ్లలో కొత్త యాప్ విధా నాన్ని అమలు చేయడం ద్వారా మిల్లుల వద్ద పత్తి రైతులు నిరీక్షించే పరిస్థితి ఉండదని తెలిపారు. కపాస్ కిసాన్ యాప్ లో స్లాట్ బుక్ చేసుకున్న రైతులు వారం రోజుల లోపు ఎప్పుడైనా పత్తిని మిల్లులకు తీసుకెళ్ళి విక్రయించుకోవచ్చని ఆమె చెప్పారు. జిల్లాలో ఈ సారి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా వరి ధాన్యం, పత్తి కొనుగోళ్లు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి బాలామణి, సివిల్ సప్లై డీ.ఎం. సైదులు, డీ.ఎస్.వో బాల్ రాజ్, మార్కెట్ కమిటీ కార్యదర్శి భారతి, సూపర్ వైజర్ లక్ష్మణ్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని కాపాడి మున్సిపాలిటీకి అప్పగింత



**(వుదయం ప్రతినిధి)** బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని రెవెన్యూ అధికారులు రక్షించి మున్సిపల్ అధికారులకు అప్పగించారు. ఈ మేరకు మంగళవారం జిన్నారం తాసిల్దార్ దేవదాసు ఆదేశాల మేరకు భూమి స్వాధీన పత్రాలను కమిషనర్ కిషన్కు ఆర్ఐ జయ ప్రకాష్ నారాయణ అందజేశారు. సర్వే నెంబర్ 242, 243లో 35 గుంటల ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురికావడంతో ఫిర్యాదులు అందుకున్న రెవెన్యూ యంత్రాంగం అన్యాక్రాంతానికి గురైన ప్రభుత్వ భూమిని రక్షించి మున్సిపల్ అధికారులకు ప్రభుత్వ భూమికి సంబంధించిన పత్రాలను అప్పగించారు. ప్రభుత్వ భూముల పరిరక్షణ కొరకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని కమీషనర్ కిషన్ వెల్లడించారు.

## గద్వాల పట్టణ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ తోట శ్రీనివాసరావు




**(గద్వాల అక్టోబర్ 14 వుదయం ప్రతినిధి)** వార్షిక తనిఖీలలో భాగంగా మంగళవారం గద్వాల పట్టణ పోలీస్ స్టేషన్ ను సందర్శించి, పోలీసుల సిబ్బంది గౌరవ వందనం స్వీకరించి, యూనిఫామ్ టర్న్ ఔట్, స్టేషన్ రికార్డ్స్, పరిసరాలను తనిఖీ చేసి, పోలీసు ఉద్యోగం కేవలం విధి నిర్వాహణ మాత్రమే కాకుండా, అది ప్రజల పట్ల ఉన్న బాధ్యత, సేవా భావం, చట్ట పరిరక్షణ అధికారాల సమన్వయంతో కూడిన పవిత్రమైన సేవ అని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు తెలిపారు. ఈ సందర్భంగా గద్వాల్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిసరాల శుభ్రత, సిబ్బంది బ్యారక్స్, స్టేషన్ రికార్డుల మెంటేనేన్స్ ను పరిశీలించారు. సిబ్బంది కిట్ ఆర్టికల్స్ తనిఖీ చేస్తూ కిట్ ఆర్టికల్స్ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న స్వాధీనం చేసుకున్న, కేసులో ఉన్న వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ రికార్డు లను తనఖీ చేస్తూ ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తును చేయాలని, ఆస్థి సంబంధిత నేరాలకు సంబంధించి, అధిక నేరాలు జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్ స్పార్ట్స్ లు గా గుర్తించి, పగలు, రాత్రి బీట్ డ్యూటీల ద్వారా నిఘా కట్టుదిట్టం చేయాలని సూచించారు. రిసీప్షన్ సిబ్బంది స్టేషన్ కు వచ్చిన ప్రతి దరఖాస్తును ఆన్లైన్ లో నమోదు చేయాలని, ఫిర్యాదిదారులతో మర్యాదగా మాట్లాడాలని అన్నారు. పోలీస్ అధికారులు తమకు కేటాయించిన వార్డు పై పూర్తి అవగాహన ఉండాలని, వార్డు పెద్దలతో, యువతతో సత్సంబంధాలను కలిగి ఉండాలని అన్నారు. స్టేషన్ పరిదిలో గల రౌడీ, సస్పెక్ట్ హిస్టరీ షీటర్లను చెక్ చేస్తూ ఆన్లైన్ రికార్డులో నమోదు చేయాలన్నారు. ఇతర ప్రాంతాలలో ఉండే వారి షీట్స్ ను సంబందిత ప్రాంతాలలోని స్టేషన్ హౌస్ ఆఫీసర్ లకు పంపాలని తెలిపారు. అలాగే పాపిలోన్ డివైస్ ను వినియోగించి అనుమానిత వ్యక్తుల వేలిముద్రాలను చెక్ చేస్తూ పాత నేరస్తులను గుర్తించాలని అన్నారు. నేరాల అదుపులో, జరిగిన నేరాలను ఛేదించడంలో ఉపయోగపడే సిసి కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరిస్తూ ప్రజలే స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా వారికి అవగాహన కల్పించాలని అన్నారు. స్టేషన్ రికార్డులైన ఎస్.సి.ఎచ్. పార్ట్ 1 -5, జనరల్ డైరీ, ఎఫ్.ఐ.ఆర్. ఇండెక్స్, అల్ఫాబీటికల్ ఇండెక్స్, డ్యూటి రోస్టర్, విస్టింగ్ నోట్ బుక్స్, రౌడీ, సస్పెక్ట్ షీట్స్, గన్ లైసెన్స్ రిజిస్టర్, ఎల్.ఎల్.ఐ., గవర్నమెంట్ ప్రాపర్టీ రిజిస్టర్, ప్రాసెస్ రిజిస్టర్, మొదలగున్నవి చెక్ చేసి, పెండింగ్ లేకుండా చూడాలని, సిబ్బందికి వర్టికల్ వారీగా విధులను కేటాయించాలని ఎస్.హెచ్.ఓ కు సూచించడం జరిగింది. రోడ్డు ప్రమాదాల నివారణకు, సైబర్ నేరాల నివారణకు వివిధ స్కూల్స్ కళాశాలలు, పని ప్రదేశాలలో కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా అవగాహన కల్పించాలని అన్నారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా ప్రతి రోజు వాహానాల తనిఖీ నిర్వహిస్తూ, ట్రాఫిక్ నియమాలు పాటించని వాహణదారులపై చర్యలు తీసుకోవాలని, అనుమానిత వాహానాలను అదుపులోకి తీసుకోవాలని అన్నారు. బ్లూ కోల్ట్స్ సిబ్బంది ప్రతి పాయింట్ ను తనిఖీ చేయాలని, డైల్ -100 కాల్స్ కు త్వరితగతిన స్పందించాలని సూచించారు. మారుతున్న సమాజానికి అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ అందుబాటులోకి తీసుకువచ్చిన సీసీటీఎన్ఎస్ - 2.0, పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, టీఎస్-కాప్, ఈ-సాక్ష్య, టెక్ డాటం, ఐరాడ్ దర్పణ్, సీఈఐఆర్, సైబర్ క్రైమ్ నేరాల నియంత్రణ, సీడీఆర్, సిఇఐఆర్ పోర్టల్, పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్, బాడీ ఓన్ కెమెరాల వంటి సాఫ్ట్‌వేర్ అప్లికేషన్లు నేరాల అదుపునకు, జరిగిన నేరాలను ఛేదించడానికి ఉపయోగకరంగా ఉన్నాయని, అన్ని అప్లికేషన్లపై పూర్తి స్థాయిలో పట్టు సాధించి, నేరాల నియంత్రణలో కీలకంగా వ్యవహించాలని సిబ్బందికి సూచించడం జరిగింది, ఇప్పుడు నేర్చుకున్న పని మీ సర్వీస్ మొత్తం ఉపయోగపడుతుందన్నారు. సిబ్బందితో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు పోలీస్ యూనిఫామ్ కు ఎంతో గౌరవం ఇస్తారో అంతే గౌరవంతో బాధ్యతగా విధులు నిర్వహించాలని అన్నారు. విధులను, పర్సనల్ లైఫ్‌ను బాలన్స్ చేసుకొని ముందుకెళ్లాలని సూచించారు. పోలీస్ స్టేషన్, రికార్డుల మెయింటనెన్స్, సిబ్బంది పని తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం గద్వాల్ టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణంలో జిల్లా ఎస్పీ గారు, డి.ఎస్పీ గారు మొక్కలు నాటరు. అప్పుడే అక్కడకు వచ్చిన న్యూ హౌసింగ్ బోర్డు చెంది పిర్యాదురాలతో, జిల్లా ఎస్పీ మాట్లాడి, పిర్యాదురాలి సమస్యను తెలుసుకొన్నారు. ఇట్టి పిర్యాదు పై తగు చర్యలు తీసుకోవాలని కల్యాణ్ కుమార్ ని ఆదేశించారు. ఈ తనిఖీ లలో డి.ఎస్పీ మొగిలయ్య, గద్వాల్ టౌన్ ఎస్సై-1 కల్యాణ్ కుమార్, ఎస్సై- సతీష్ కుమార్, ఎస్సై-3 జహంగీర్ ఉన్నారు.